
గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్


మంచిర్యాలలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు


నస్పూర్ మున్సిపల్‌లో ప్రశంసా పత్రాలు అందుకున్న మున్సిపల్ సిబ్బంది

అభివృద్ధిలో జిల్లాను

అగ్రభాగంలో ఉంచేందుకు కృషి


జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

- మహానుభావుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం
- స్వేచ్ఛ సమానత్వంతో ప్రజలు అభివృద్ధి వైపు సాగాలి
- ప్రత్యేక రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన
- ప్రభుత్వ పథకాల పర్యవేక్షణలో అధికారులు ముందుండాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 15: అభివృద్ధి సంక్షేమంలో జిల్లాను అగ్రభాగంలో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వినోద్, కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్‌లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మహానుభావుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని, స్వేచ్ఛ సమానత్వంతో ప్రజలు అభివృద్ధి వైపు సాగాలని, ప్రత్యేక రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందని, పథకాల పర్యవేక్షణలో అధికారులు ముందుండాలని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో 2,58,213 దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. వీటిని పరిశీలించి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 1,672 ప్యాకేజీ సేవలతో నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి రూ.10 లక్షలు ఆర్థిక రక్షణ అందిస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించంలో భాగంగా మార్చి నుంచి జూలై వరకు రూ.19.17 లక్షల రాయితీ ఇచ్చామన్నారు. ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 478 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హత గల వారికి రూ.5లక్షల సహాయం అందించేందుకు త్వరలోనే కార్యాచరణ విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మహిళ శక్తి పథకంలో భాగంగా మహిళ సంఘాలకు ప్రభుత్వ పాఠశాలల యూనిఫాంల తయారీకి అవకాశం ఇచ్చామన్నారు. జిల్లాలో 80,193 మంది రైతులకు బీమా అందించామని, రైతు రుణ మాఫీ పథకంలో మొదటి విడతలో 28,392 మంది రైతులకు రూ.150 కోట్లు, రెండో విడతలో 14,365 మందికి రూ.139 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. జిల్లాలోని 2,19,158 మంది తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 1.20 లక్షల మందికి జాబ్‌కార్డులు అందించి 100 రోజుల పని కల్పించడం ద్వారా వేతనాల రూపంలో రూ.53.59 కోట్లు చెల్లించామన్నారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, జిల్లాలోని 24 వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా 6,899 పోషక ఆహార కిట్లను గర్భిణీలకు, బాలింతలకు రక్తహీనత తగ్గించడానికి అందించామన్నారు. అనంతరం స్టాళ్ళను పరిశీలించారు. ఆయా శాఖలకు సం బంధించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. అధికారులు కిషన్, గణపతి, దుర్గాప్రసాద్, వెంకటే శ్వర్లు, యాదయ్య, పురుషోత్తం, రవీందర్‌రెడ్డి, వినోద్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. డీఆర్‌డీవో కిషన్ ఆధ్వర్యంలో మహిళ సంఘాలు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ అభినందించారు.

కలెక్టరేట్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యవసాయం, విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శకటాలు, స్టాళ్ల ఆకట్టుకున్నాయి. మోడల్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.

ఏసీసీ: జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురా లు కొక్కిరాల సురేఖ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎమ్మెల్యే ప్రేంసా గర్‌రావు పాల్గొన్నారు. పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు తిరుపతి, చిట్ల సత్యనారాయణ, హేమలత, బానేష్ పాల్గొన్నారు. టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహిం చిన వేడుకలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి త్రివర్ణ పతాకాన్ని ఎగురవే శారు. తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వ ర్యంలో రెడ్డి కాలనీలో పట్ట ణాధ్యక్షుడు వైద్య భాస్కర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. లక్ష్మీనగర్ శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ ఆయూబ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

నస్పూర్: సీసీసీ కార్నర్ రాజీవ్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నస్పూర్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ సుర్మిళ్ల వేణు, షిర్కే చౌరస్తాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్‌లు జెం డాలను ఎగుర వేశారు. తహసీ ల్దార్ శ్రీనివాస్, సీఐ ఆకుల అశోక్, ఆరోగ్య కేంద్ర వద్ద డాక్టర్ సమతలు త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. ఉత్తమ సేవలు అందించిన 16 మంది మున్సిపల్ సిబ్బందికి ప్రశంసాప్రతాలను అందించారు. స్వచ్ఛదనం-పచ్చదనం అంశంపై ఆరుగురు, వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన పోటీల్లో 36 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

చెన్నూరు: మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ మల్లికార్జున్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సీఐ రవీందర్, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ పతకాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో మోహన్, ఎంఈవో రాధాకృష్ణమూర్తి, ఎంపీవో అజ్మత్ అలీ, ఏపీవో గంగా భవానీ, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో, తాళ్లగురిజాలలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి జాతీ య పతాకాన్ని ఆవిష్కరించారు. చైర్‌పర్సన్ శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆర్డీవో హరికృష్ణ, సివిల్ జడ్జి ముకేష్, ఏసీపీ రవికుమార్, గ్రంథాలయంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, టీబీజీకేఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మున్సి పాలిటీ, పోలీసు శాఖ సహకారంతో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద 50 అడుగుల జాతీయ జెండాను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి జాతీయ జెండా ఎగురవేశారు.

జైపూర్: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ వనజారెడ్డి, వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్‌స్టన్, డాక్టర్ ముస్తాఫా, ఏసీపీ వెంకటేశ్వర్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గుండు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేమనపల్లి: తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎస్‌ఐ శ్యామ్ పటేల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు రాజేష్, జాతీయ పతాకా న్ని ఆవిష్కరించా రు.

కన్నెపల్లి: ఎంపీడీవో గంగామోహన్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎస్‌ఐ గంగారాం, పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ జెండాలను ఎగురవేశారు. కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో రామాంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

హాజీపూర్: గుడిపేట 13వ బెటాలియన్‌లో కమాండెంట్ రాములు, తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే, ఎంపీడీవో మధుసూదన్, ఎస్‌ఐ సురేష్, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి లహరి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కాసిపేట: ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి గంగారాం, తహసీల్దార్ భోజన్న, దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అంజనేయులు, కాసిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, ఆసుపత్రిలో డాక్టర్ కిరణ్‌కుమార్, కాసిపేట 1గనిపై మేనేజర్ భూశం కరయ్య, 2వ గనిపై మేనేజర్ లక్ష్మీనారాయణ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ప్రెసిడెంట్, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నెన్నెల: మండల పరిషత్తు కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ ఖాసిం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో దేవేం దర్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. తహసీల్దార్ సబ్బ రమేష్, అటవీ క్షేత్రాధికారి దయానంద్, ఏడీఏ ఇంతియాజ్ అహ్మద్, ఎస్సై ప్రసాద్, డాక్టర్ లక్ష్మణ్‌లు ఆయా కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ మేకల మల్లేష్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

భీమిని: ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి, తహసీల్దార్ బికర్ణదాస్ జెండా ఆవిష్కరించగా డీటీ అంజయ్య, ఆర్‌ఐ వెంకటేష్ పాల్గొన్నారు. ఎస్సై విజయ్‌కుమార్, వైద్యాధికారి డాక్టర్ కిరణ్, ఎస్‌వో కవిత, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమారస్వామి, లైబ్రేరియన్ రామారావు, ఐకేపీ కార్యాలయంలో ఎంఎస్ అధ్యక్షురాలు విమల, కాంగ్రెస్ కార్యాల యంలో అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరించారు.

దండేపల్లి: ఎంపీడివో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి రవీం దర్‌రెడ్డి, తహసీల్దార్ సంధ్యరాణి, ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్, ఏవో అంజీత్ కుమార్, పీఏసీఎస్ కార్యాలయాలో చైర్మన్లు లింగన్న, సురేష్, గూడెం దేవస్థానంలో ఈవో శ్రీనివాస్, పశువైద్యశాల ధన్‌రాజ్, ఎస్‌వో మంజుల, ఏఈ రాయనర్సు జాతీయ జెండాలను ఎగురవే శారు.

కోటపల్లి: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ మహేంద్రనాథ్, సీఐ సుధాకర్, ఎస్‌ఐ రాజేందర్, వైద్యాధికారి అరుణశ్రీ, ఏవో మహేందర్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం అశోక్, కేజీబీవీలో ప్రత్యేకాధికారి హరిత, హెచ్‌ఎం కృష్ణమూర్తి జెండావిష్కరించారు. తెలంగాణ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, ప్రాథమిక సహకార కార్యాలయంలో సీఈవో రాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

రామకృష్ణాపూర్: క్యాతన్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళలు జెండా ఎగరవేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఎస్సై రాజశేఖర్, ఆయా పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగరవేశారు.

మంచిర్యాల అర్బన్: జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫారెస్టు కార్యాలయంలో సీఎఫ్ శాంతారామ్, డీసీపీ ఏ.భాస్కర్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఆర్.ప్రకాష్, సీఐ బన్సీలాల్, ట్రాఫిక్ సీఐ బి.సత్యనారాయణ, మహిళా పోలీస్‌స్టేషన్‌లో సీఐ కె.నరేష్‌కుమార్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో గురువయ్య, ఎస్‌ఈ శ్రావణ్‌కుమార్, జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ హరిశ్చంద్రారెడ్డి, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ సులేమాన్, ఫైర్ స్టేషన్‌లో మామిడి భగవాన్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఎల్‌ఐసీ కాలనీలోని ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మందమర్రి టౌన్: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌లు, ఆయా విద్యాసంస్థల్లో హెచ్‌ఎంలు జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జెండాను మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జె రవిందర్, అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ జెండాను సంజయ్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నోముల ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్‌లు జెండాలను ఆవిష్క రించారు. సింగరేణి పాఠశాలలో కరస్పాండెంట్ శ్యాం సుందర్, కుమారస్వామి ఆవిష్కరించారు. ఐఎన్టీయూసీ కార్యాలయంలో కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్యలు, ఏఐటీయూసీ కార్యాలయంలో సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్‌లు, సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు.

భీమారం: తహసీల్దార్ సదానందం, ఎంపీవో సతీష్, ఎస్‌ఐ రాములు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాల కార్యాలయాల్లో నాయకులు, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, పోడేటి రవి, అరుణ్‌కుమార్, కాంగ్రెస్, రాజ్‌కుమార్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్‌కుమార్, సబ్‌స్టేషన్‌లో ఏఈ వేముల మౌనిక, గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

జన్నారం: తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో చంద్రకళ, ఎస్‌ఐ రాజవర్ధన్, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎఫ్ఆర్‌వో హఫీజుద్దీన్, ఎఫ్ఎస్‌వోలు శివకుమార్, మక్బుల్, సిబ్బంది శమీముద్దీన్, హజార్,రియావుద్దీన్‌లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.


బెల్లంపల్లిలో పతాకావిష్కరణలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి


టీబీజీకేఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


నస్పూర్‌లో జెండా ఎగుర వేస్తున్న బాల్క సుమన్


మందమర్రిలో విద్యార్థుల నృత్య ప్రదర్శన










జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నస్పూర్‌లో జెండా వందనం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ అర్చనరామ్‌లాల్‌గిల్డా, మంచిర్యాలలో జెండా ఆవిష్కరిస్తున్న డీసీపీ, గుడిపేట బెటాలియన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ రాములు

ఆందోళనల మధ్య కూరగాయల స్టాళ్ల కేటాయింపు


లక్కీడ్రా తీస్తున్న ఎమ్మెల్యే వినోద్, కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, ఆగస్టు 15: పట్టణంలో నిర్మించిన కూరగాయల స్టాళ్ల కేటాయింపు వ్యాపారుల ఆందోళన మధ్య కొనసాగింది. గురువారం పద్మశాలి భవన్‌లో కలెక్టర్ కుమార్‌దీపక్, ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ల సమక్షంలో లక్కీడ్రా ద్వారా స్టాళ్లను కేటాయించారు. 108 మంది వ్యాపారులకుగాను 54 మందికి సీనియారిటీ ప్రాతిపదికన డైరెక్టుగా కేటాయించగా మిగిలిన 54 స్టాళ్లను డ్రా ద్వారా ఎంపిక చేసి నెంబర్లను కేటాయించారు. సీనియార్టీ కాని వారికి ఎలా కేటాయిస్తారని నిలదీశారు. కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తుల ఇబ్బందులను తొలగించేందుకు కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టామన్నారు. ఎవరికి నష్టం కలుగకుండా సీనియారిటీ ప్రకారం పారదర్శకంగా కేటాయించామని, ఎవరు కూడా సందేహపడవద్దని సూచించారు. వ్యాపారస్తులు మున్సిపాలిటీ ఆదాయం కోసం ప్రతీ నెల సక్రమంగా కిరాయిలు చెల్లించాలని పేర్కొన్నారు.

వ్యాపారుల ఆందోళన

కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో కూరగాయల వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సీనియారిటీ ప్రకారం కాకుండా నచ్చిన వారికి స్టాళ్లను కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా కూరగాయలు విక్రయిస్తున్న వారికి కేటాయించకుండా కేవలం 2, 3 ఏండ్లుగా విక్రయిస్తున్న వారికి ఏ విధంగా కేటాయించారని ప్రశ్నించారు. కూరగాయల వ్యాపారంలో అంతంత మాత్రంగానే వ్యాపారం ఉంటుందని, కిరాయిలు ఏ విధంగా చెల్లిస్తామని పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా డ్రా ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్‌ఐలు వ్యాపా రస్తులను సముదాయించే ప్రయత్నం చేశారు. కొందరు నాయకులు వ్యాపారస్తుల దగ్గర డబ్బులు వసూలు చేసి సీనియారిటీ లేకున్నా స్టాళ్లను కేటాయించారని కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్టాల్ రాని వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


ఆందోళన చేస్తున్న కూరగాయల వ్యాపారులు

కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగిన వ్యాపారులు



స్టాళ్ల ఎంపిక పూర్తయిన తర్వాత కలెక్టర్ కుమార్ దీపక్‌తో కూరగాయల వ్యాపారులు వాగ్వాదానికి దిగారు. సీనియారిటీ చూడకుండా ఇష్టం వచ్చినట్లు స్టాళ్లను వ్యాపారస్తులకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. 30 ఏండ్లుగా కూరగాయలు అమ్ముకుంటున్న వ్యాపారుల నోట్లో మట్టి కొట్టారని కలెక్టర్‌ను ప్రశ్నించారు. కలెక్టర్ వ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియారిటీకి సంబంధించిన ఆధారాలు ఉంటే తీసుకు రావాలని సూచించారు. సీనియారిటీకి సంబంధించిన పత్రాలను వ్యాపారస్తులు చూపిస్తున్న క్రమంలో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు. ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో సీఐలు దేవయ్య, అప్జలొద్దీన్, కుమారస్వామి, ఎస్‌ఐలు, బందోబస్తు నిర్వహించారు.









గర్భిణి ప్రసవ వేదన

● కాన్పుకోసం 25కిలోమీటర్లు బురదలో ప్రయాణం

పెంచికలపేట, ఆగస్టు 15: నెలలు నిండిన గర్భిణి పురిటినొప్పులతో 25 కిలోమీటర్లు ప్రయాణించి ఆసుపత్రికి చేరుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని జిల్లెడ గ్రామానికిచెందిన దుర్గం శోభ అనే నెలలు నిండిన గర్భిణీకి గురువారం సాయంత్రం 6గంటలప్రాంతంలో పురిటినొప్పులు అధికమయ్యాయి. 108ను సంప్రదించగా రోడ్డు సరిగా లేదని వాహనం అక్కడికి రాలేదని పేర్కొన్నారు. చేసేదేమి లేక బొలేరో వాహనంలో 25కిలోమీటర్లు రెండు గంటలపాటు అతికష్టం మీద ప్రయాణించి బెజ్జూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంది. కాగా అక్కడివైద్యుల సూచనమేరకు ఆమెను కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. ఈ కష్టాలు మాకు కొత్తేమీ కాకపోయిన ఏదైనా జరగరానిది జరిగితే పరిస్థితేంటన్నది అధికారులు గుర్తించాలని, ప్రభుత్వం, పాలకులు దృష్టిసారించి తమ కష్టాలు గమనించి బీటీరోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ఆసిఫాబాద్, ఆగస్టు 15: భార్యభర్తల మధ్య గొడవపడగా అందులో ఒకరు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆసిఫాబాద్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని వావుదాం గ్రామానికి చెందిన కుర్సింగ ఆత్మారాం(30)కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు గతంలో అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ బాధతో ఆయన మద్యానికి బానిసయ్యాడు. ఇదే క్రమంలో బుధవారం చిన్న కుమారుడిని తీసుకొని బైక్‌పై జిల్లా కేంద్రానికి వెళ్తున్న క్రమంలో గ్రామసమీపంలో అదుపు తప్పిపడిపోయాడు. కుమారుడికి స్వల్పగాయాలయ్యాయి. ఇద్దరు ఇంటికి వెళ్లగా భార్య రుక్మిణి మద్యం తాగి బైక్ నడిపి కుమారుడికి కింద పడేశావంటూ మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన ఆత్మారాం బుధవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందాడు. మృతుడి భార్య రుక్మిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు కాగజ్‌నగర్ బంద్

కాగజ్‌నగర్, ఆగస్టు 15:బంగ్లాదేశ్‌లో హిందువులు, ఆలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా కాగజ్‌నగర్ హిందూసంఘాలు శుక్రవారం కాగజ్‌నగర్‌బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. వ్యాపారసంస్థలు, విద్యాసంస్థలు, హోటల్స్, షాపింగ్‌మాల్స్ శాంతియుతంగా బంద్‌లోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోగులకు పండ్లు, బిస్కెట్ల పంపిణీ

ఆసిఫాబాద్, ఆగస్టు 15: స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వఆసుపత్రిలో రోగులకుక్రైస్తవసంఘం ఆధ్వర్యంలోపండ్లు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు.

చికిత్సపొందుతూ వృద్ధురాలి మృతి

హాజీపూర్, ఆగస్టు 15: హాజీపూర్‌కు చెందిన పోశమ్మ (68) మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. బుధవారం పోశమ్మ రోడ్డు దాతుండగా కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతోపోశమ్మకు తీవ్రగాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ రాత్రి మృతిచెందింది. మృతురాలు అల్లుడు రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతురాలుకు కొడుకు, నలుగురు కూతుళ్లు ఉన్నారు.

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 15: పట్టణంలోని జాఫర్ నగర్‌కు చెందిన శుభం మండల్ (26) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రాములు తెలిపారు. మృతుడు మద్యానికి బానిసై ఏ పని చేయకపోవడంతో అతడి భార్య అంజూం మండల్ విసుగు చెంది 10 రోజుల క్రితం ఈజ్‌గాంలోని పుట్టింటికి వెళ్లింది. దీంతో అతిగా మద్యం సేవించిన మృతుడు బుధవారం సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించామని పేర్కొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 15: అశోక్ రోడ్‌కు చెందిన లెక్కల మహేష్ (60) ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై సనత్‌కుమార్ తెలిపారు. మృతుడు కొంతకాలంగా ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటూ మద్యానికి బానిసయ్యాడని, గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుడి కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

గుండెపోటుతో వృద్ధుడి మృతి

జిల్లాకేంద్రంలోని క్వారీరోడ్‌లోగల డీమార్ట్‌మాల్‌లో హైటెక్‌సిటీకి చెందిన మొగులూరిసాయిబాబా (60)గుండెపోటుతో మృతిచెందాడు.గురువారం షాపింగ్‌కువచ్చిన ఆయన కిందపడిపోయాడు. స్థానికులుప్రభుత్వా సుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు పేర్కొన్నారు.

కాలభైరవ స్వామికి ఎంపీ ప్రత్యేక పూజలు


భైరవస్వామికి పూజలు చేస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

కోటపల్లి, ఆగస్టు 15: మండలంలోని పారుపెల్లి గ్రామంలోని కాల భైరవ స్వామిని గురువారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పారుపెల్లికి వచ్చిన ఎంపీకి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అటవీ శాఖ క్లియరెన్స్ లేకపోవడంతో చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడుతుందని మండలంలోని పలు రహదారులు, కాలభైరవ ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి అవరోధంగా ఉన్న అటవీ శాఖ క్లియరెన్స్‌కు కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తానని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ మూల రాజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీ స్వాతంత్ర్య వేడుకలో మంచిర్యాల విద్యార్థి

హైదరాబాద్,ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ ఎర్రకోటలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జన్నారం మండలం కిష్టాపూర్ జెడ్‌పీ హైస్కూల్ విద్యార్థి ఆర్.విష్ణువర్ధన్ పాల్గొన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన వికసిత్ భారత్ ప్రేరణ పోటీలలో విష్ణువర్ధన్ తెలంగాణ నుంచి బాలుర విభాగంలో ఎంపికై గుజరాత్‌లో జూలై 27నుంచి ఆగస్టు 3వరకు జరిగిన జాతీయ విద్యా సదస్సుకు హాజరై ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే అరుదైన అవకాశాన్ని పొందారు. మారుమూల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పాఠశాల కీర్తిని తీసుకువెళ్లిన విష్ణువర్ధన్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, స్కూల్ హెచ్‌ఎం గుండ రాజన్న ఎంఈఓ విజయ్ కుమార్, ఏపీసీ చైర్మన్ మంగ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

మంచిర్యాల డీసీపీకి ఐపీఎస్ హోదా


ఏ.భాస్కర్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 15: మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌కు ఐపీ ఎస్ హోదా దక్కింది. 2010లో గ్రూప్-1 అధికారిగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చేరిన ఆయనను సీనియార్టీ కలిగిన అధికారిగా గుర్తిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ నుంచి ఐపీఎస్‌కు ఆయనను ఎంపిక చేస్తూ ప్రతిపాదనలు పంపించగా సెలక్షన్ కమిటీ చేసిన సిఫారసుల మేరకు యూపీఎస్‌సీ ఆయనకు ఐపీఎస్ హోదాను ప్రకటిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

ఇందిరా మహిళ శక్తి పథకంతో మహిళల ఆర్థికాభివృద్ధి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 15: ఇందిరా మహిళ శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు పేర్కొన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని స్నేహలత గ్రామైక్య సంఘం రూ. 6 లక్షల రుణంతో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్‌సింగ్, డీసీపీ భాస్కర్, డీఆర్‌డీవో కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

జన్నారం, ఆగస్టు 15 : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. గురువారం కొమ్ముగూడెంలో పర్యటించి రైతులతో కలిసి పొలంలో వరినాట్లు వేశారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రైతుల సంక్షేమం సాధ్యమన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణ మాఫీ చేశారని తెలిపారు. సునీల్‌జాదవ్, రైతులు మాన్కుబాయి, గంగుబాయి, స్వరూప తదితరులుపాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలో భారీ వర్షం

ఏసీసీ, ఆగస్టు 15 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వారం రోజులుగా వాతావరణం ఎండతో ఉక్కపోతగా ఉండగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఉపశమనం లభించింది.

పలువురు ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు


అవార్డు అందుకుంటున్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిశ్చంద్రరెడ్డి


అవార్డు అందుకుంటున్న జడ్పీ సీఈవో గణపతి, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, జడ్పీ ఉద్యోగి సుమిత్, దండేపల్లి ఆర్ఐ భూమన్న, జూనియర్ అసిస్టెంట్ రవితేజ, గైనకాలజిస్టు వనిత, వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్, ఏసీపీ సురేంద్ర, దండేపల్లి ఎంపీడీవో ప్రసాద్, బండ శాంకరి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, కలెక్టర్ కుమార్ దీపక్‌లు అవార్డులు అందించారు. బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, జెడ్పీసీఈవో గణపతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిశ్చంద్రరెడ్డి, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది అశోక్, నాగేశ్వర్, వెంకటస్వామి, దేవి, రవి, రాంచందర్ అవార్డు అందుకున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు రాజమనోహర్‌రెడ్డి, భూమన్న, భానుచందర్, వెంకటేశం, కిషన్‌రావు, ప్రియాంక, పోలీసు శాఖ నుంచి ఏసీపీ సురేంద్ర, సీఐలు నరేందర్, సుధాకర్, ఆర్ఐ వామనమూర్తి, సంపత్‌కుమార్, ఎస్ఐలు ప్రేమ్‌కుమార్, శ్యాంపటేల్, రాములు, రాజవర్ధన్, ఎం. విజయ్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్, వెంకటేష్, సందీప్‌కుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు సలీం, తిరుపతి, శ్రీనివాస్, సిరాజుద్దీన్, రసులుద్దీన్, రాము, మల్లన్న, రవి, తిరుపతి, సత్తయ్య, నాగరాజు, శ్రీనివాస్, అమిత్‌కుమార్‌సింగ్, కానిస్టేబుళ్లు రమేష్, సారయ్య, రాజ్‌కుమార్, సంపత్, నరేష్, రాజేందర్, రాజశేఖర్, సత్యనారాయణ, రాజబాపు, నాగేష్, జ్యోతి, ఫైమా, ప్రసాద్‌లు ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగే జుడిషియల్ శాఖ నుంచి రామబ్రహ్మాచారి, మంజుల, సురేష్, ప్రభాకర్, అగ్రికల్చర్ నుంచి ప్రభాకర్, అజయ్‌కుమార్, కార్తీక్‌నాగ్, బండ శంకర్, సంధ్య, వైద్యశాఖ నుంచి సుమశ్రీ, నాందేవ్, రజిత, డీఆర్‌డీఏ శాఖలో శంకర్, వేణుగోపాల్, విజయలక్ష్మీ, ప్రజ్ఞ, రాజ్‌కుమార్, రంజిత్‌కుమార్, రమాదేవి, రాజు, గిట్ల సుమిత్, మొయినోద్దీన్, కృష్ణ, చీఫ్ ప్లానింగ్ సిబ్బంది అనిత, శ్రీనివాస్, వేణుగోపాల్, విజయలక్ష్మీ, లక్ష్మీ, ఇంటర్ విద్య శాఖ నుంచి శ్రీనివాస్, జోనల్ ఇంటలిజెన్స్ శాఖ నుంచి తిరుపతి, లక్ష్మీ, శ్రీనివాస్, మురళీమోహన్, బీసీ వెల్ఫేర్ శాఖ నుంచి బ్రహ్మజ, మైనార్టీ శాఖ నుంచి తిరుపతి, డీఈవో శాఖ నుంచి అజయ్‌కుమార్, సువార్త, రమణ, ఫారెస్టు శాఖ నుంచి హఫీజుద్దీన్, స్వరూ ప, మల్లయ్య, అభిషేక్, వెంకటస్వామి, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ నుంచి శ్రీనివాస్, సురేష్, ప్రశాంత్, సరిత, చిట్టిబాబు అవార్డులను అందుకున్నారు. డీసీపీ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దండేపల్లి: ఎంపీడీవో ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొద్దుల భూమన్న జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందుకున్నారు.

కాసిపేట: ఉత్తమ సేవలందించిన జిల్లా వయోజన విద్యాశాఖ జిల్లా రీసోర్స్ పర్సన్, లయన్స్‌క్లబ్ మంచిర్యాల సఖి ప్రెసిడెంట్ బండ శాంకరికి కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అవార్డును అందుకున్నారు.

బెల్లంపల్లి: రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో పాల్గొని అవార్డులు గెలుచుకున్న బెల్లంపల్లికి చెందిన లిటిల్‌స్టార్ అయాన్‌తాజ్‌కు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, కలెక్టర్ కుమార్‌దీపక్‌కు అవార్డు , ప్రశంసా పత్రం అందజేశారు.

మండలాల్లో పంద్రాగస్టు సంబరాలు


చింతలమానేపల్లిలో పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ మునావర్ షరీఫ్

తిర్యాణి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో కార్యాలయంలో వెంకటస్వామి, వ్యవసాయకార్యాలయంలో వ్యవసాయాధికారి తిరుమలేశ్వర్, అటవీరేంజ్‌ఆఫీస్‌లో ఎఫ్ఆర్వో శ్రీనివాస్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై మాధవ్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్‌దేశ్‌పాండే జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

కెరమెరి: తహసీల్దార్‌కార్యాలయంలో తహసీల్దా ర్ దత్తాప్రసాద్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అంజద్‌పాషా, పీఎస్‌లో ఎస్సై విజయ్, వ్యవసాయశాఖకార్యాలయంలో ఏవో గోపికాంత్, ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుడు నవీన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగామండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో ఆపార్టీ మండలాధ్యక్షుడు ఆత్రం కుసుంరావు జాతీయ జెండాను ఎగరవేస్తుండగా కిందపడి పోగా తిరిగి ఎగురవేశారు.

సిర్పూర్(యు): తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీతహసీల్దార్ మడావి చిత్రు, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో కుడ్మెత సుధాకర్, ఎస్సై రామకృష్ణారావు, బీపీఎం అనిల్‌కుమార్, కేజీబీవీలో స్వప్న జాతీయజెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

వాంకిడి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజ్‌అలీ, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నస్రుల్లాఖాన్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో మిలింద్‌కుమార్, ప్రభుత్వవైద్యశాలలో వైద్యాధికారి వినయ్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ జాబిరే పెంటు, ప్రభుత్వకళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య, సబ్‌ట్రెజరీ కార్యాలయంలో ఇన్‌చార్జీ ఎస్టీవో హబీబ్‌జాతీయ పతాకాలను ఎగురవేశారు. వాంకిడి ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు 105అడు గుల పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

లింగాపూర్: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేంద్రప్రసాద్ వర్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామేశ్వర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో లోకెందర్ పతాకాలను ఎగురవేశారు.


బెజ్జూరులో జాతీయనాయకుల వేషాధారణలో విద్యార్థుల ర్యాలీ

చింతలమానేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునావర్‌షరీఫ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కోటప్రసాద్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై నరేష్, గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు.

పెంచికలపేట: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోఆల్బర్ట్, పీఎస్‌లో ఎస్సై కొమురయ్య, గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు.

దహెగాం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్, పీఎస్‌లో ఎస్సైరాజు, పీఏసీఎస్‌లో చైర్మన్ తిరుపతిగౌడ్, టీజీబీలో మేనేజర్ నవీన్ కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

బెజ్జూరు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూమేశ్వర్, పీఎస్‌లో ఎస్సై విక్రం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గౌరీశంకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అవినాష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాజులనాయుడు, పీఏసీఎస్‌లో చైర్మన్ ఓంప్రకాష్, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో హర్షద్‌హుస్సేన్, అటవీశాఖకార్యాలయంలో రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ జాతీయజెండాలను ఎగురవేశారు. కాగా మండలకేంద్రంలో జ్యోతిబాఫూలే, ఉన్నతపాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సిర్పూర్(టి): గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి సత్యనారాయణ,ఏవో కార్యాలయంలో ఏవో మధులత, పోలీసుస్టేషన్‌లో ఎస్సై రమేష్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో ఎక్బాల్‌హుస్సేన్, ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, న్యాయస్థానంలో న్యాయమూర్తి అజయ్, తహసీల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్‌జాతీయజెండాలను ఎగురవేశారు.

కౌటాల: తహసీల్దార్‌కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత, పీఎస్‌లో ఎస్సైరమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్, పీఏసీఎస్‌లో చైర్మన్‌మాంతయ్య, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవోఘన్‌శ్యాం పతావిష్కరణ చేశారు.

రెబ్బెన: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరమ్మ, సీఐ కార్యాలయంలో సీఐ చిట్టిబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైచంద్రశేఖర్, ఏఐటీయూసీ కార్యాలయంలో ఏరియాకార్యదర్శి ఎస్ తిరుపతి, టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియాఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు రాజబాబు జాతీయజెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలో ఖైరిగూడ ఓపెన్ కాస్టుపై ప్రాజెక్టు అధికారి మచ్చగిరి నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.


వాంకిడిలో జెండా ఎగురవేస్తున్న జడ్పీటీసీ, తహసీల్దార్ రియాజ్ అలీ


సిర్పూర్(టి)లో జెండా వందనం చేస్తున్న న్యాయాధికారి అజయ్


కౌటాలలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న తహసీల్దార్ పుష్పలత


తిర్యాణిలో పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ సునీల్ పాండే


కెరమెరిలో పోలీసులచే గౌరవ వందనం స్వీకరిస్తున్న తహసీల్దార్ దత్తా ప్రసాద్‌రావు

ఓసీసీ లారీ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ అధ్యక్షుడిగా రవికుమార్

కాసిపేట, ఆగస్టు 15: దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ లారీ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గందె రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం దేవాపూర్‌లో ఎన్నికలు నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్‌గా భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా రహమాన్, క్యాషియర్‌గా రవికుమార్‌లను ఎంపిక చేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

హాజీపూర్, ఆగస్టు 15: పెద్దంపేట గ్రామానికి చెందిన బొప్పు రాజవ్వ ఎల్లయ్య అనే వృద్ధ దంపతులకు గురువారం అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రెండు నెలలకు సరిపడ సరుకులు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు వెంకటేష్, భాను ప్రసాద్, నవీన, లక్ష్మణ్, కుమారస్వామి, శోభన, సురేష్, శ్రీనివాస్‌గౌడ్, వినోద్‌కుమార్, సాయి, అజీమ్, నితిన్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు భద్రత పరికరాలు పంపిణీ

హాజీపూర్, ఆగస్టు 15 : వేంపల్లిలో గురువారం మంచిర్యాల అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమైయా సురక్షా కార్యక్రమంలో భాగంగా భద్రత పరికరాలను గురువారం మంచిర్యాల సీఐ గురువయ్య అందజేశారు. గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఈ పరికరాలను అందించినట్లు తెలిపారు. సీఐ బెల్లంపల్లి సీఐ ఇంద్రప్రసాద్, చెన్నూరు, లక్షెట్టిపేట సీఐలు నర్సింహులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం

జన్నారం, ఆగస్టు 15: పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులుగా నర్సయ్య, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా విజయ్‌కుమార్, నర్సయ్య, కిషన్‌రావు, కార్యదర్శులుగా శ్రీదేవి, సరల, సుధాకర్‌లను ఎన్నుకున్నారు. ఎంఈవో విజయ్‌కుమార్, నాయకులు రవి, రాజారావు, జనార్దన్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


చికిత్స పొందుతూ యువతి మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 15: జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో ఈ నెల 5న జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న రేగుంట దీప (24) బుధవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అదే ప్రమాదంలో గాయాలపాలైన మృతురాలి తండ్రి రమేష్ కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 15 : పట్టణంలోని హమాలీవాడకు చెందిన తోగరి శ్రీధర్ (36) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రాములు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన సన్నిహితులకు కొందరికి డబ్బులు ఇవ్వగా అవి తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురై ఈ నెల 12న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
శుక్రవారం 16 ఆగస్టు 2024



అన్నివర్గాల అభివృద్ధికి కృషి

- ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం
- స్వాతంత్ర్య దినోత్సవంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్



జెండా వందనం చేస్తున్న బండ ప్రకాశ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్, ఎస్పీ

ఆసిఫాబాద్, ఆగస్టు 15: అమరుల స్ఫూర్తితో రాష్ట్రంలో అన్నివర్గాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభు త్వం కృషి చేస్తుందని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 78 స్వాతంత్ర్య దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపుకలెక్టర్‌లు దీపక్ తివారి, వేణు, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. బండా ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిపై ఆయన మాట్లాడుతూ ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో ప్రజలకు పరిపాలన సౌలభ్యమైందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 54,62,705మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యం వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో రూ.500లకే వంట గ్యాస్‌తో 74,849 మందికి లబ్ధిచేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 4779మంది పేదలు చికిత్స పొందగలిగారన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500గృహాలను నిర్మిస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 69,377 మందికి జీరో బిల్లులు జారీ చేశామన్నారు. ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రైతురుణ మాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. జిల్లాలో 35,864 మంది రైతులకు రూ.272కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గిరిజన, మైనార్టీ, సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్ శాఖల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకులాలు, వసతి గృహాల ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమయోధుడు దండ నాయకుల శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, సురేష్,ఏఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, నాయకులు విశ్వప్రసాద్ రావు, అరిగెలనాగేశ్వర్‌రావు, అలీబీన్ అహ్మద్, గాదవేణి మల్లేష్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ప్రకాశ్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు..

జిల్లాలోని ఆయాపాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి చాటే విధంగా గ్రూపు డ్యాన్సులు అలరించాయి. వర్షం కురిసినా లెక్క చేయకుండా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రశంసించారు. శకటాలు ఆకర్శించాయి.

స్టాళ్ల సందర్శన..

విద్యాశాఖ, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, అటవీశాఖ, ఉద్యావన, మత్స్య, పశు సంవర్ధక శాఖలు, పౌర సరపరాల శాఖ, గిరిజనసంక్షేమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను తెలంగాణ శాసన మండలి డిప్యూటీచైర్మన్ బండా ప్రకాష్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్‌లు దీపక్ తివారి, వేణు, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, పాల్వాయి హరీష్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 262 మహిళా స్వయం సంఘాలకు రూ.21కోట్ల రుణాల కోసం చెక్కును అందజేశారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న బండ ప్రకాశ్









స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న నాయకులు, అధికారులు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

జిల్లాలో మోస్తరు వర్షం



రోధిస్తున్న తులసి

ఆసిఫాబాద్/కెరమెరి/చింతలమానేపల్లి, ఆగస్టు 15: జిల్లాలో గురువారం మోస్తరు వర్షంకురిసింది. కొన్ని రోజులుగాతెరిపి ఇచ్చినవర్షం మధ్యాహ్నాం కుర వడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చింతలమానేపల్లి మండలంలోని కర్జవెల్లి గ్రామానికి చెందిన నాయిని తులసి రేకుల ఇల్లు వర్షానికి నేల మట్టం అయింది. తులసి భర్త సిద్ధయ్య మూడేళ్ల క్రితం మృతిచెందగా ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తులసి రోజు కూలీ పనులు చేస్తూ పిల్లలతో జీవనం సాగిస్తోంది. కొత్తగా ఇల్లు నిర్మించుకునే స్థోమతలేదని, మళ్లీవర్షం వస్తే మాపరిస్థితి అధ్వా న్నంగా మారుతుందని బాధితురాలు రోధిస్తున్న తీరు అందరినీ కలిచివేసింది. తమ దీనస్థితిని చూసి ఉన్నతాధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితురాలు కోరుతోంది.

మెడికల్ కళాశాల విద్యార్థుల నిరసన

ఆసిఫాబాద్, ఆగస్టు 15: కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై హత్యాచారం జరగడంతో గురువారం జిల్లాకేంద్రంలోని మెడికల్‌కళాశాల వైద్యవిద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌కుమార్, అధ్యాపకులు సత్యం, ప్రియదర్శిని, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం క్యాంపు ఆఫీస్‌కు పాదయాత్ర

తిర్యాణి, ఆగస్టు 15: మండలంలోని అంతర్గత సమస్యలు పరిష్కరించాలని, రోడ్లు అభివృద్ధి చేయాలని ఆదివాసీ నాయకుడు పెందోర్ ధర్ము గురువారం మండల కేంద్రంలోని గాంధీచౌక్ నుంచి సీఎం క్యాంపు ఆఫీసుకు పాదయాత్ర చేపట్టారు. ఆయనకు పీఏసీఎస్‌చైర్మన్ శ్రీనివాస్,శంకర్‌గౌడ్,బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు ఆత్రం చంద్రశేఖర్ మద్దతు తెలిపారు.

పులి కోసం గాలింపు

కెరమెరి, ఆగస్టు 15: మండలంలోని లక్మాపూర్, కేలి(కె) గ్రామాల్లో పులి సంచరిస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం ఎఫ్ఆర్వో మజారుద్దీన్ లక్మాపూర్ అటవీప్రాంతంలో పులికోసం గాలించారు. ఆయన మాట్లాడుతూ లక్మాపూర్ అడవిలో చిరుతపులి, కేలి(కె)అటవీప్రాంతంలో పెద్దపులి అడుగులు గుర్తించినట్లు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యవర్గం

కెరమెరి, ఆగస్టు 15: మండల సమగ్రశిక్ష ఉద్యోగుల కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా డి.రక్షణ, గౌరవ అధ్యక్షురాలిగా మీన, ఉపాధ్యక్షులుగా జము, ఆశ్విని, ప్రధానకార్యదర్శిగా మహేందర్, సహాయకార్యదర్శిగా జోత్స్న, కోశాధికారులుగావినోద,ఆశ్విని,అధికారప్రతినిధిగా ఆనంద్, మీడియా ప్రతినిధిగా దిగంబర్, సలహాదారులుగా శిరీష, భారతి, ఫయాజ్, భాగ్యలక్ష్మి, భోజన్నను ఎన్నుకున్నారు.

మాజీ ప్రతినిధులను సన్మానించిన ఉపాధ్యాయులు

చింతలమానేపల్లి, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని పాల్వాయినగర్ ప్రాథమికపాఠశాలలో మాజీప్రజాప్రతినిధులను ఉపాధ్యాయులను సన్మానించడం విమర్శలకు తావిస్తోంది. పదవిలో లేకున్నా వారిని పాఠశాలకు పిలిచి సన్మానంచేయడం, జ్ఞాపికలు అందజేసివారి మెప్పు పొందేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నం చేస్తున్నా రని బీజేపీ జిల్లాప్రధానకార్యదర్శి దోని శ్రీశైలం ఆరోపించారు. ఈవిషయంపై జిల్లావిద్యాధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

నేడు ఉపాధిహామీ ప్రజావేదిక

బెజ్జూరు, ఆగస్టు 15: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ పథకంపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గౌరీ శంకర్ తెలిపారు. 2023ఏప్రిల్ నుంచి 2024 మార్చివరకు ఉపాధిహామి పథకం పనులకు సంబంధించిన వివరాలు ప్రజావేదికలో వివరించనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

బెజ్జూరు, ఆగస్టు 15: మండలంలోని మొగవెల్లి ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పొరిశెట్టి జ్యోతిరావు బైక్‌అదుపడంతో కిందపడి గాయపడ్డాడు. గురువారం ఇంటి నుంచి బైక్‌పై తలాయి గ్రామానికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి కిందపడింది. దీంతో అతనికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108లో చికిత్సనిమిత్తం కాగజ్‌నగర్ పట్టణానికి తరలించారు.



రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణిది ప్రముఖపాత్ర



మాట్లాడుతున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, ఆగస్టు 15: రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణిసంస్థ ప్రముఖపాత్ర పోషిస్తోందని శ్రీరాంపూర్‌ఏరియా జీఎం బి సంజీవ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా గురువారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సంస్థ ముందుకు సాగడానికి ఉద్యోగులు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. అనంతరం ఆయన ఉత్తమఉద్యోగులు, విద్యార్థులను ఘనంగాసన్మానించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సేవాఅధ్యక్షురాలు రాధాకుమారి, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, అధికారులసంఘం ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌వోటుజీఎం ఎన్ సత్యనారాయణ, శ్రీరాంపూర్, ఇందారం ఓసిపిల పీవోలు, ఏజెంట్లు, అన్నివిభాగాల అధిపతులు, ఇతర అధికారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యూనియన్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం..

హెచ్ఎంఎస్ కార్యాలయంవద్ద ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, ఎస్ఆర్పీ-1వద్ద ఏరియా కార్యదర్శి వి అనిల్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎస్‌సీకేఎంఎస్-బీఎంఎస్ కార్యాలయం వద్ద ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమసంఘం ఏరియా ఉపాధ్యక్షుడు డేగల ప్రవీణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీరాంపూర్ ఓసీపీలో జాతీయజెండాను ప్రాజెక్ట్‌అధికారి టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కెబాజీసైదా యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి



మాట్లాడుతున్న జీఎం దేవేందర్

మందమర్రిటౌన్, ఆగస్టు 15:ఆర్థిక సంవత్సరం 2024-25కి సంస్థకు నిర్దేశించిన 72మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాలనే సంకల్పంతో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. గురువారం సింగరేణి పాఠశాలలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మందమర్రి ఏరియాలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రమాదాలు లేని సంస్థే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఏరియాలోని 13మంది ఉత్తమ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులను జీఎం ఘనంగా సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుకు సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 15: రాష్ట్రప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావును ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. జిల్లాకలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్యవేడుకలకు ముఖ్యఅతిథిగా రాగా, సీసీసీలోని సింగరేణిగెస్ట్‌హౌస్‌లో బసచేశారు. దీంతో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్‌బి జనక్‌ప్రసాద్, యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, కేంద్రకమిటీ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు.

కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలి

కాంట్రాక్టు కార్మికులకు లాభాలవాటా ఇవ్వాలని సింగరేణికాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం సీసీసీ గెస్ట్‌హౌస్‌లో బసచేసిన రాష్ట్రప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, రాష్ట్ర కనీసవేతనాల సలహామండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్‌ను బ్రహ్మానందం కలిసి వినతిపత్రం అందించారు.

ట్రేడ్స్‌మెన్‌లను చులకనగా చూస్తున్న యాజమాన్యం

మందమర్రిటౌన్, ఆగస్టు 15: సింగరేణిలో ఉత్పత్తికి కృషి చేస్తున్న ట్రేడ్స్‌మెన్‌లను యాజమాన్యం చులకనగా చూస్తోందని హెచ్ఎంఎస్ కేంద్రకమిటీ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు ఒక ప్లేడే దానం చేసినట్లు ఇస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ప్లేడేలు తగ్గించడంతో పర్యవేక్షణ లోపించిందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దృష్టి సారించాలని, ప్లేడేలను పెంచాలని డిమాండ్ చేశారు.

ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు



కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఆగస్టు 15: జిల్లాకేంద్రంలో గురువారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వకార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలల్లో జాతీయజెండాలను ఎగురవేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లాపోలీసు కార్యాలయంలో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, జిల్లాకోర్టులో జిల్లాప్రధాన న్యాయాధికారి ఎంవీ రమేష్, బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జిల్లాఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, బీజేపీ కార్యాలయంలో అరిగెలనాగేశ్వర్‌రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగేపట్టణంలో యువకులు భారీజాతీయజెండాతో ప్రదర్శణ నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, శ్యాంనాయక్, బాలేష్‌గౌడ్, రమేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో గాంధీచౌక్‌తో పాటు పలుకూడళ్లలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు జాతీయజెండాను ఆవిష్కరించారు. మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప బస్టాండు సమీపంలో జెండాను ఎగురవేశారు. రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ రావిశ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాజీవ్ గాంధీ చౌరస్తా, మార్కెట్‌ఏరియాతోపాటు పలుకూడళ్లలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, డీఎస్పీకార్యాలయంలో డీఎస్పీ కిరణ్‌కుమార్, సీఐ కార్యాలయంలో సీఐశంకరయ్య, మున్సిపల్‌లో చైర్‌పర్సన్ షాహిన్‌సుల్తానా, ఎంపీడీవోకార్యాలయంలో ప్రత్యేకాధికారి ఆర్డీవో సురేష్‌కుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్‌చైర్మన్ సిద్దాల దేవయ్య, నవోదయ విద్యాలయంలో విశిష్టఅతిథి తరుణ్‌కుమార్‌జవార్, ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ కెపార్వతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రూరల్ సీఐకార్యాలయంలో రాంబాబు, ఈసుగాం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రామన్‌కుమార్, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైమహేందర్ జాతీయజెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం జెండాను ఎగురవేశారు.



కాగజ్‌నగర్ గాంధీ చౌక్‌లో జెండాను ఎగరేస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు, జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రావి శ్రీనివాస్



పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



జెండాకు వందనం చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

జిల్లాలోని ఉత్తమ అవార్డు గ్రహీతలు వీరే..



శాసనమండలి డిప్యూటీచైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న అదనపుకలెక్టర్ దీపక్ తివారి



దాసరి వేణు అదనపు కలెక్టర్, లోకేశ్వర్‌రావు ఆర్డీవో, సురేష్ ఆర్డీవో, ప్రభాకర్‌రావు ఏఎస్పీ, సదయ్య డీఎస్పీ, సీఐ రమేష్ కైనూరు, సీఐ సతీష్ ఆసిఫాబాద్, సీఐ రాణాప్రతాప్ టాస్క్‌ఫోర్స్, మధు, కానిస్టేబుల్, భిక్షపతి డీపీవో, శ్రీనివాస్ డీఎల్‌పీవో, పోచన్న డీటీ, చిన్ను ఆర్ఐ, రమేష్(ఎస్ఏ) డీఆర్వో

ఆసిఫాబాద్, ఆగస్టు 15: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమసేవలు అందించిన వారికి గురువారం అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్నవారిలో.. దీపక్‌తివారి (అదనపుకలెక్టర్), దాసరి వేణు(అదనపుకలెక్టర్), లోకేశ్వర్‌రావు(ఆర్డీవో), సురేష్(ఆర్డీవో). **రెవెన్యూశాఖ:** ముసావీర్‌హుస్సేన్(ఎస్ఏ), జి.రాజు(ఎస్ఏ), దుర్గం దేవేందర్(ఎస్ఏ), ప్రేంకిరణ్(గిర్దావర్), ఎ.ప్రవీణ్ (గిర్దావర్), చిన్ను(ఎస్ఏ), ఎన్.కిరణ్(రికార్డుఅసిస్టెంట్), జైరాం(ఆఫీస్‌సబార్డినేట్), దుర్గంశ్రీనివాస్ (ఆఫీస్‌సబార్డినేట్), పోచయ్య(నాయబ్ తహసీల్దార్), పంజాల బుల్లెట్(జేఏ), అయిల్ల రోహిత్‌కుమార్ (డాటాఎంట్రీ ఆపరేటర్), సీహెచ్ శ్రీకాంత్(డిప్యూటీ సర్వేయర్). **పోలీసుశాఖ:** ఆర్.ప్రభాకర్‌రావు (ఏఎస్పీ), పి.సదయ్య(డీఎస్పీ), ఎ.కరుణాకర్ (డీఎస్పీ), సీహెచ్ రాణాప్రతాప్(సీఐ), జి.సతీష్(సీఐ), రమేష్ (సీఐ), కె.అంజన్న(ఆర్ఐ), ఎం.రాములు(ఎస్సై), సీహెచ్‌రాజేష్(ఆర్ఎస్సై), ఎండీ ఫసియోద్దీన్ (ఏఎస్సై), కె.హీరామన్(ఏఎస్సై), వై.వెంకన్న(ఏఆర్ఎస్సై), డి.దుర్గ ప్రసాద్(కానిస్టేబుల్), బి.హరీష్ (కానిస్టేబుల్), జి.మహేష్(కానిస్టేబుల్), ఆత్రం వనిత(కానిస్టేబుల్), పి.మహేష్(కానిస్టేబుల్),ఎస్.సంపత్ (కానిస్టేబుల్), కె.శ్రావణ్‌కుమార్ (కానిస్టేబుల్), ఎం.శ్రీలత (కానిస్టేబుల్), వి.మధు(కానిస్టేబుల్), వి.రమేష్‌బాబు (హెడ్‌కానిస్టేబుల్), బి.రవీందర్ (కానిస్టేబుల్), ఎం.రజిత(కానిస్టేబుల్), శ్రీనివాస్(హోంగార్డు), బి.రమేష్ (ఇంటిలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్), బి.సంతోష్ (ఇంటిలిజెన్స్‌కానిస్టేబుల్), సీహెచ్ తిరుపతి(సీఐడీఎస్సై), కె.శివాణిరెడ్డి (సీఐడీఎస్సై), ఎండీజలీల్ (సీఐడీ ఏఆర్ఎస్సై). **అగ్నిమాపకశాఖ:** బి.భీమయ్య (స్టేషన్‌ఫైర్‌ఆఫీసర్), బి.శ్రీనివాస్ (లీడింగ్‌ఫైర్‌మెన్). **ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్‌శాఖ:** వి.రవి (సీఐ),కె.మనోహర్(ఎస్ఏ). **ప్లానింగ్ డిపార్టుమెంట్:**ఎస్.వెంకటేశ్వర్లు(డిప్యూటీ స్టాస్టికల్ ఆఫీసర్), డి.రాజేష్(ఫీల్డ్‌టెక్నిషియన్). **డీపీఆర్వో:** జి.రమేష్(టైపిస్టు),పవర్ మోహన్‌నాయక్ (టీం లీడర్). **మత్స్యశాఖ:** తీగలనగేష్ (ఫిషర్‌మెన్). **వైద్యఆరోగ్యశాఖ:**తులసీ(ఏఎన్ఎం),మీన (ఏఎన్ఎం), ఆదెవిజయ(ఆశాకార్యకర్త), మానెపల్లి సుజాత (ఆశాకార్యకర్త), డాక్టర్ రిషికరాం(ఎంవో), కుద్ర సంజీవ్(డాటాఎంట్రీఆపరేటర్), సునీత(ఏఎన్ఎం), రియాజ్(ఎస్ఏ).**ఎస్సీ,బీసీ,ఎస్టీవెల్ఫేర్:** టి.భాగ్యరాణి (డబ్ల్యూహెచ్‌ఓ), సాయిదీపక్(డాటా ఎంట్రీ ఆపరేటర్), ఎస్.ఏసుమణి(హెచ్‌డబ్ల్యూవో), ఎం.పార్వతి (కుక్),పి.ప్రదీప్(రికార్డుఅసిస్టెంట్), సల్మాన్ భూంబాయి(వాచ్‌మెన్). **మున్సిపాలిటీ:** ఎం.శంకర్ (శానిటరీఇన్‌స్పెక్టర్), అయిళ్లప్రేంసాగర్ (వర్కర్), డి.రాజు(జూనియర్ అసిస్టెంట్), ఎ.షైడి(జేఏ). **అటవీశాఖ:** ఎం.ప్రవీణ్‌కుమార్ (డిప్యూటీ ఆర్వో). **రూరల్‌డెవలప్‌మెంట్:** ఎంఏ అమీర్ ఉస్మాని (ఏపీవో), ఎం.మన్ను(కంప్యూటర్ ఆపరేట్), సతీష్ (ఏపీవో). **డీఆర్డీఏసెర్ప్:** ఊట్లసారయ్య (డీపీఎం), సాల్గం స్వప్న(వీవోఏ), వెంకటేశ్వర(మండల సమాఖ్య), ఎస్.భూమక్క(ఏపీఎం), గంపవరం సుజాత(ఏపీఎం). **వ్యవసాయశాఖ:** సంకీర్తన (ఏఈవో), బుద్దేల లక్ష్మి(ఏఈవో), గంట రాము (ఏఈవో). **మిషన్‌భగీరథ:** జి.నరేష్(ఏఈ), ఎం.శ్రీనివాస్(ఏఈఈ). **బ్యాంకు:** ఎన్.నందకృష్ణ (మేనేజర్), అంకతి కిరణ్(మేనేజర్). **పారిశ్రామిక:** గోగర్ల అంకులు(జేఏ). **రోడ్లు,భవనాలశాఖ:** బి.నరేష్‌కుమార్ అసిస్టెంట్‌ఈఈ),జె.పుష్ప(ఎస్ఏ). **రవాణాశాఖ:** సీహెచ్‌రాజమల్లు(ఎంవీఐ), ఎండీ వజీద్(కానిస్టేబుల్). **ఇరిగేషన్‌శాఖ:** షేక్ అలీం(ఎస్ఏ), పి.పోచమ్మ(ఆఫీస్ సబార్డినేట్). **విద్యాశాఖ:** సీహెచ్ తిరుపతి(సీఆర్పీ), ఐ.ప్రశాంత్(ఎంఐఎస్ కోఆర్డినేటర్), ఎం.ప్రభాకర్(జేఎల్). **జిల్లాపరిషత్:** తోటాజి (సూపరింటెండెంట్),సీహెచ్ లింగయ్య(రికార్డు అసిస్టెంట్), మల్లేష్ వేముల(ఎంపీడీఓ), జె.తిరుపతి (ఆఫీస్‌సబార్డినేట్). **పంచాయతీరాజ్:** ఎం.నిహారిక (ఏఈ), టి.శ్రీనివాస్(ఎంపీడీఓ), ఎం.సాగర్ (వెటర్నరీఅసిస్టెంట్), డి.రాజేందర్(ఎంపీవో), కిరణ్‌కుమార్(కార్యదర్శి), బి.మనీష్(కార్యదర్శి), సీహెచ్ రాజేష్ (కార్యదర్శి), అంజద్‌పాషా(ఎంపీవో), గోలిరాజేశ్వరి (కార్యదర్శి), జి.రాజు(కార్యదర్శి), ఎం.పురుషోత్తం (ఆఫీసర్ సబార్డినేట్). **స్త్రీ,శిశుసంక్షేమ:** ఎం.లత (సూపర్‌వైజర్), ఎం.కరుణారెడ్డి (సూపర్‌వైజర్), ఎం.సిందురి (అంగన్‌వాడీకార్యకర్త), వి.సత్యశీల (పారామెడికల్). **ఆర్టీసీ:**సీహెచ్ రవికుమార్ (మెకానిక్), డి.దేవేందర్(కండక్టర్), అన్వర్‌ఖాన్ (డ్రైవర్). **విద్యుత్‌శాఖ:** టాకిరె బాలాజీ(జేఎల్), కె.రంజిత్(జేఎల్), ఆర్.శ్రీనివాస్(మెస్త్రీ). **ఇతర రంగాలు:** ఎ.వెంకటేష్(బీఎంసీయూ ఇన్‌చార్జి), మహ్మద్‌బాబుమియా(ప్రోగ్రాం అసిస్టెంట్), షేక్ షంషీర్(బోధకులు), ఉష పిల్లై(బోధకులు). **టీజీ ఇన్నోవేషన్:** ఎ.నాగమణి (ఇన్నోవేటర్), జి.శంకర్ (ఇన్నోవేటర్), సీహెచ్ గౌతంరాజ్ (ఈ డిస్ట్రిక్ మేనేజర్), జి.కిరణ్(ఇనోవేషన్ కో ఆర్డినేటర్), ఎ.శ్రీధర్, ఎం.చరణ్‌చంద్ర, బి.లావణి, బి.హరిత్ ఉన్నారు.